# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.22.02.2018.**

## మోటారు సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడే ముగ్గురు నిందితులు అరెస్ట్

***వారి వద్ద నుండి సుమారు రూ. 2 లక్షల విలువ చేసే, 7-మోటారు సైకిళ్ళు స్వాధీనం***

ది.22.02.2018వ తేది విజయవాడ, డి.వి.మేనార్ హోటల్, గుణదల పడవలరేవు సెంటర్, కనకదుర్గా వారది సమీపంలో వాహనాలు తనికీలు నిర్వహిస్తుండగా దొంగిలించిన వాహనాలతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు వివిద పార్కింగ్ ప్రదేశాలలో పార్క్ చేసిన బైకులను మారుతాళాలను ఉపయోగించి బైకులను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.2 లక్షల విలువ కలిగిన 7-మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు:**

**1) విజయవాడ, తాడిగడప, పెనమలూరుకు చెందిన దివి రవి (30) బట్టల షాపులో పని చేస్తాడు.**
**2) విజయవాడ, వాగుసెంటర్‌కు చెందిన విజ్జు సాయి బాబు (23) హోటల్‌లో పని (పాత నేరస్తుడు)**
**3) విజయవాడ, యనమలకుదురుకు చెందిన షేక్ అజారత్ వలీ (30) రంగుల పని చేస్తాడు.**

విచారణలో.... **పైనిందితులలో 1) దివి రవి (30)** బట్టల షాపులో పనిచేస్తూ చెడువ్యసనాలకు అలవాటు పడి తను సంపాదించిన సంపాదన తన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బుల సంపాదించాలని ఈ క్రమంలో బైకు దొంగతనాలు చేసి వాటిని అమ్ముకుని వాటి ద్వారా వచ్చే సంపాదనతో తన వ్యసనాలు తీర్చుకోవచ్చు అనుకుని ఈ క్రమంలో గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 మొత్తం.3 బైకులను దొంగిలించడం జరిగింది.

**2) విజ్జు సాయి బాబు (23)** పాత నేరస్తుడు గతంలో ఒన్‌టౌన్, టూటౌన్, భవానీపురం, పటమట మరియు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బైకు దొంగతనం నేరాలు చేసి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి ప్రస్తుతం హోటల్‌లో పనిచేస్తూ తనకు ఉన్న చెడు వ్యసనాలకు తను సంపాదించి సంపాదన తన వ్యసనాలకు సరిపోక తన పాత నేర పవృత్తిని మానక మరలా బైకు దొంగతనాలు చేయడం ప్రారంభించి ఈ క్రమంలో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-3 బైకులను దొంగిలించడం జరిగింది.

**3) షేక్ అజారత్ వలీ (30)** పెయింటింగ్ పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడి తను సంపాదించిన సంపాదన తన జల్సాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలన ఈ క్రమంలో బైకు దొంగతనాలు చేసి వాటి ద్వారా వచ్చే సంపాదనతో తన జల్సాలను తీర్చుకోవచ్చు అని బైకు దొంగతనం చేయుట ప్రారంభించి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 బైకును దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలలో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారు విజయవాడలోని వివిధ ముఖ్యమైన కూడళ్ళవద్ద వాహనాల తనికీలు నిర్వహించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.22.02.18న విజయవాడ, డి.వి.మేనార్ హోటల్, గుణదల పడవలరేవు సెంటర్, కనకదుర్గా వారది సమీపంలో వాహనాలు తనికీలు నిర్వహిస్తుండగా దొంగిలించిన వాహనాలతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి **రూ.2 లక్షల విలువగల మోటారు సైకిళ్ళను** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --